క్లుప్తంగా

అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సురేశ్



నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సైపా సురేశ్ ఎన్నికయ్యారు. కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారిగా దొడ్డ రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేశ్‌ను అతడి స్నేహితులు బాదం రంజిత్ కుమార్, గండు నవీన్‌కుమార్, మురహరి రంజిత్‌కుమార్, చిప్ప శ్రావణ్, రంగోజు వెంకటేశ్వర్లు అభినందించి సత్కరించారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా..



ఖానాపురం : ఖానాపురం ఎన్ న్యూ గణేశ్ ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రంగు కుమారస్వామి, అధ్యక్షుడిగా మాయల యాకాంబరం, ఉపాధ్యక్షుడిగా గాలీ పాషా, కోశాధికారిగా దేవులపల్లి నర్సింహారావు, సహాయ కార్యదర్శిగా మడత భిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా మర్రి సురేశ్, కదిక రాంబాబు, మునీర్, అజీజ్ పాషా, పెరమాల కార్తీక్, బొమ్మర వెంకటస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఆటోడ్రైవర్లు అభినందించారు. ఆటోకార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

డాక్టరేట్



పర్వతగిరి : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పేర్వారం కవిత హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో 'సింథసిస్ అండ్ బయోలాజికల్ స్టడీస్ ఆన్ ఆక్సిజన్, నైట్రోజన్ కంటెయినింగ్ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్' అంశంపై ప్రొఫెసర్ ఎస్.కవిత పర్యవేక్షణలో పరిశోధన చేసింది. ఈ సందర్భంగా ఆమెకు ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తం పీహెచ్‌డి పట్టా అందజేసి అభినందించారు.

నగదు, బియ్యం అందజేత

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన మాదాసి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి స్థానిక యువజ్యోతి యూత్ సభ్యులు ఆదివారం రూ.3 వేల నగదుతోపాటు క్వింటా బియ్యం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పేద కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్, సభ్యులు దేవేందర్, సుంకరి రాజు, సదరం రాజు, గుర్రం స్వామి, చెరుపల్లి రాజు, మాదాసి రమేశ్, రాజు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరబోయిన చిన్న నర్సయ్యను అతడి తండ్రి ఆగయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, దంజ్యా నాయక్, భరత్‌రెడ్డి, బండారి ప్రకాశ్, శివాజీ, పాదిల నరేశ్ తదితరులున్నారు.

మొండ్రాయి, గొల్లపల్లిలో..

సంగెం : మండలంలోని మొండ్రాయి, గొల్లపల్లి గ్రామాల్లో పలువురిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. గొల్లపల్లికి చెందిన రైతు ఎల్లబోయిన రాజాలు గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే ఇటీవల ప్రమాదంలో గాయపడిన మొండ్రాయికి చెందిన జీవన్‌గౌడ్, వేల్పుల ప్రేమ్‌సాగర్‌లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, కుమారస్వామి, మల్లయ్య, మొగిలి, గోవర్ధన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన వర్దినేని వెంకటేశ్వరరావు ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, నాయకులు సునీల్‌రావు, కంటెం సుధాకర్, సురేందర్‌రావు, బొట్ల వెంకటేశ్వర్లు, బొట్ల కనకరాజు, రంగు జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో పూర్తి వివరాలు సేకరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

సాక్షి నెట్‌వర్క్ : సమగ్ర కుటుంబ సర్వేలో పూర్తి వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లను జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. జిల్లాలోని వర్ధన్నపేట, పర్వతగిరి, సంగెం, దుగ్గొండి, తదితర మండలాల్లో సర్వే ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల్లో సర్వేను అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు సూచనలు అందజేశారు. వివరాల నమోదులో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి సమాచారం సేకరించడంలో సహనంతో వ్యవహరించాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తప్పులు దొర్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఇళ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. తద్వారా సర్వేను విజయవంతం చేయడంతోపాటు ప్రభుత్వం చేపట్టనున్న పథకాల అమలుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. సర్వేలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్‌కుమార్, ఎంపీడీఓలు వెంకటరమణ, శంకర్‌నాయక్, రవీందర్, అరుంధతి, తహసీల్దార్లు వెంకటస్వామి, రాజ్‌కుమార్, ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్



సంగెం : సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



దుగ్గొండి : సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ అరుంధతి

కొనుగోలు కేంద్రాల్లోనే సరైన ధర



దుగ్గొండి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు



పర్వతగిరి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ నవీన్‌కుమార్

దుగ్గొండి : సొసైటీల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన ధర లభిస్తుందని స్థానిక సొసైటీ చైర్మన్ సుకినే రాజేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని నాచినపల్లి, తిమ్మంపేట, లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించడంతోపాటు సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందుతుందని తెలిపారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయిస్తే మోసపోతారని చెప్పారు. ధాన్యం కాంటా అయిన 3 రోజులకు రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్‌రెడ్డి, సురావు సంజీవరెడ్డి, గోసంగి పురుషోత్తం, మోకిడె ప్రభాకర్, హన్మకొండ లలిత బాబు, నరహరి సునీత రాజ్‌కుమార్‌రెడ్డి, కోమాండ్ల సూరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెండ్యాల మమత రాజు, శ్రీరామోజు ప్రభాకర్, సీఈఓ ఓంకార్, సిబ్బంది సుధాకర్, రంగయ్య పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని నారాయణపురం, అన్నారం పెద్దతండా, బూర్గుమళ్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మన్ సందెల నవీన్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, సీఈఓ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లి అభివృద్ధిలో ప్రజలు కీలకం



విద్యార్థులతో రాజమౌళి, ఉపాధ్యాయులు, సిబ్బంది

● జిల్లా ట్రెయినింగ్ మేనేజర్ రాజమౌళి

గీసుకొండ : జాతీయ స్థాయిలో ఆదర్శంగా గ్రామంగా గుర్తింపు సాధించే స్థాయిలో గంగదేవిపల్లి అభివృద్ధి చెందడంలో ప్రజల పాత్ర కీలకమని జిల్లా ట్రెయినింగ్ మేనేజర్ కూసం రాజమౌళి తెలిపారు. గంగదేవిపల్లిని నర్సంపేటకు చెందిన గీతాంజలి డీజే స్కూల్ విద్యార్థులు ఆదివారం సందర్శించారు. గంగదేవిపల్లి జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందడంతోపాటు పరిపాలన విషయంలో సాధించిన విజయాలకు సంబంధించిన విషయాల్లో పాఠ్యపుస్తకాల్లో ప్రచురితం కావడంతో స్కూల్ యాజమాన్యం అవగాహన కల్పించేలా విద్యార్థులను గ్రామాన్ని సందర్శింపజేసింది. ఈ సందర్భంగా జిల్లా ట్రెయినింగ్ మేనేజర్ రాజమౌళి విద్యార్థులు విషయాలపై అవగాహన కల్పించి చైతన్యవంతం చేశారు. గ్రామ అభివృద్ధి తీరుతెన్నులను కళ్లకు కట్టారు. జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడంలో కఠోరమైన పట్టుదలతో, ప్రజల్లో సమన్వయం కీలకంగా నిలిచాయని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ గూడ సరోజన, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతుల ఆత్మహత్య

● బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి దయాకర్‌రావు

వర్ధన్నపేట : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య చోటు చేసుకుంటున్నాయని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని జగ్నాతండాకు చెందిన రైతు బానోతు మైబూ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. మైబూను ఆత్మహత్యకు ప్రేరేపించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో దయాకర్‌రావు మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో రైతులను అన్ని విధాలా ఆదుకున్నామని చెప్పారు. ఆత్మహత్యలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. అనేక హామీలతో నమ్మించి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తదనంతరం మోసపూరిత పాలనతో రైతులను మానసిక వేదనకు గురి చేస్తోందని తెలిపారు. రుణమాఫీ చేయక, రైతు భరోసా ఇవ్వక ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సుమారు 10 రోజులుగా ప్రారంభిస్తున్నా మిల్లులను కేటాయించకుండా తప్పుడు విధానాలు అవలంబిస్తోందంటూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

సామాజిక సేవలే 'ఎస్‌ఆర్‌ఆర్' ధ్యేయం



సిరిమల్ల నాగరాజుకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి/వర్ధన్నపేట : సామాజిక సేవలే ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని వ్యవస్థాపకుడు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మొరిపిరాలలో దివ్యాంగుడు సిరిమల్లె నాగరాజు, వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో దివ్యాంగుడు దొరగాల నర్సయ్యలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ట్రైసైకిళ్లు అందజేశారు. అనంతరం రాయపర్తిలో ఐత మల్లయ్య, మైలారంలో మామిడాల రవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు బియ్యం, నూనె అందజేశారు. మట్టపెల్లి రాకేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మండల ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని చెప్పారు. పేదలకు ఎళ్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, లేతాకుల మహేందర్‌రెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, నలమాస సారయ్య, ఐత రాంచందర్, సంది దేవేందర్‌రెడ్డి, కోల సంపత్, ప్రసాద్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

దుగ్గొండి : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ కంభంపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీపై అభిమానంతో నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు దూసుకుపోతోందని తెలిపారు. ఇప్పటికే 23 వేల సభ్యత్వాలు పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు అన్న లింగన్న, బుసాని రమేశ్, కొట్టూరి రమేశ్, వేమునూరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభను విజయవంతం చేయండి

చెన్నారావుపేట : ఈనెల 17న తలపెట్టిన సీపీఎం చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల ఏరియా కమిటీ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి నమిండ్ల స్వామి కోరారు. మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాఉద్యమాలు చేపట్టే దిశగా మహాసభలో కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భూపాల్‌రెడ్డి, శారద, మధుకర్, నరేశ్, జన్ను రమేశ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

'భూపంపిణీ ఘనత న్యూడెమోక్రసీ సొంతం'

నల్లబెల్లి : గోదావరి పరివాహక ప్రాంతంలో 12 లక్షల ఎకరాల పోడు భూములు ప్రజలకు పంచిన ఘనత సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సొంతమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు తెలిపారు. మండలంలోని మేడపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో దుస్సా చేరాలు, రాయల రమేశ్, మార్తినేని సంపత్‌రావు, తక్కళ్లపల్లి బాబురావు సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత అమరవీరుల స్తూపాల వద్ద నివాళులర్పించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన సభకు మధు హాజరై మాట్లాడారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, ఇట్టబోయిన రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు బండారి ఐలయ్య, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పర్వతగిరి : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా.. పర్వతగిరికి చెందిన రైతు కొల్లూరి దేవేందర్‌కు సాకుతున్న ఆవు మేతకు వెళ్లిన క్రమంలో 11 కేవీ వైరు తగిలి మృతి చెందింది. రూ.50 వేల నష్టం వాటిల్లిందని రైతు చెప్పాడు.

ఆర్థికసాయం

సంగెం : మండలంలోని కుంటపల్లికి చెందిన వేల్పుల శివశంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దానం స్వామి, మినుముల రాజు, వాసం నరేశ్, మాడిశెట్టి రాజేందర్, రౌతు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు..

సంగెం : మండలంలోని షాపూర్‌కు చెందిన కత్తి ఎల్లగౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కౌండిన్య పరపతి సంఘం ఆదివారం రూ.10 వేల బీమా నగదు అందజేసింది. సంఘంలో ఎల్లగౌడ్ సభ్యుడు కావడంతో సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రతినిధులు గుళ్లపల్లి ఉమేందర్, మచ్చ వెంకటయ్య, సట్ల రాజు, గుళ్లపల్లి శ్రీనివాస్, కత్తి రమేశ్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

నెక్కొండ : ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఊరూరా ఉత్సవాలు నిర్వహించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. లక్షలాది ఎకరాల భూస్వాముల, పెత్తందార్ల భూములను పేదలకు పంచిన ఘనత పార్టీకే దక్కుతుందన్నారు. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమిన పోరాటంలో పార్టీ పాత్ర క్రియాశీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటికీ యువతకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు బాషుమియా, పనాస ప్రసాద్, మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేశ్, మియాపురం గోవర్ధనాచారి, నాయకులు పర్వతం ఎల్లస్వామి, శంకర్, శ్రీనివాస్, యాకయ్య, స్వరూప, మహేందర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : ప్రభుత్వ హైస్కూల్‌లో నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

గీసుకొండ : మండలంలోని మనుగొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 2003–04 విద్యాసంవత్సరంలో ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని జీవిత అనుభవాలను పంచుకుని సందడి చేశారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2004–05 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి మధురానుభూతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు శౌరీ అసంతినా, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శ్రావణ్‌కుమార్, జనార్దన్‌లను సన్మానించారు.

జాగృతి విద్యానికేతన్‌లో..

మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో 2003–04 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని నాటి గురువులను సన్మానించారు. తమకు చదువు నేర్పి మృతి చెందిన గురువులైన తాళ్లపెల్లి కృష్ణ, విజేందర్‌గౌడ్, బాల క్రిస్టోఫర్, తోటి విద్యార్థి వీరేందర్‌లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కారుపోతుల విజయ్‌కుమార్, ఈగ హరిప్రసాద్, సత్యకుమార్, బండారి భిక్షపతి, వెంకటేశ్వర్లు, రమేశ్, సాంబయ్య, సంతోశ్, నర్సయ్య, శౌరీ అసంతీన, సంగీత, విజయ, మంజుల పాల్గొన్నారు.



గీసుకొండ : మనుగొండ స్కూల్‌లో..



చెన్నారావుపేట : జాగృతి విద్యానికేతనలో..

ఆయిల్ పామ్ సాగు లాభదాయకం



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి తరుణ్

చెన్నారావుపేట : ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని ఉద్యాన శాఖ అధికారి తరుణ్, రాంచరణ్ ఇండస్ట్రీస్ జీఎం సతీశ్ నారాయణ తెలిపారు. మండలంలోని లింగాపురంలో రైతు పండుగ నరేందర్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ సాగుపై ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో తరుణ్, సతీశ్ మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తోందని చెప్పారు. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం తట్టుకుని మెరుగైన పంట దిగుబడి అందిస్తుందని తెలిపారు. కోతుల బెడద, పశువల బెడద ఉండదన్నారు. మూడేళ్లపాటు అంతర పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్ పామ్ కొరత తీవ్రతను తట్టుకునేలా సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఇతర ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బాదావత్ వినోద్ కుమార్, దేవరాజు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యం



వృద్ధులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

చెన్నారావుపేట : వయో వృద్ధుల సంక్షేమానికి సంఘం ప్రాధాన్యత ఇస్తోందని మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ తెలిపారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. సంఘం వృద్ధులకు కంటి పరీక్షలు చేయించడంతోపాటు అవసరమైన ఇతర సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. నేత్ర వైద్య శిబిరాన్ని వృద్ధులు వినియోగించుకోవాలని కోరారు. సుమారు 100 మహిళలు, వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, వయో వృద్ధుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, నాయకులు వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, నర్సింహాచారి, వరంగంటి కుమారస్వామి, సత్తయ్య, సిద్ద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

12న శ్రీలక్ష్మీ నృసింహస్వామి కల్యాణం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రామాచార్య, కృష్ణారావు, తదితరులు

నర్సంపేట : కార్తీక మాసం సందర్భంగా ఈనెల 12న సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని డఫోడిల్స్ స్కూల్‌లో శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు కొమ్మాల ఆలయ ప్రధాన అర్చకుడు రామాచార్య తెలిపారు. పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవ కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం రామాచార్య మాట్లాడారు. 12న సాయంత్రం 5గంటలకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీనారసింహ శతనామావళి, శ్రీలక్ష్మీ అష్టోత్తర పూజలు, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం ఉంటాయని తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు కల్యాణం ఉంటుందని వివరించారు. కల్యాణాన్ని విజయవంతం చేయాలని రామారావు. వికాస తరంగిణి బాధ్యులు కృష్ణారావు, రంగనాథస్వామి కోరారు. కార్యక్రమంలో అర్చకులు వెంకటాచార్యులు, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు.